క్లుప్తంగా

బీమా చెక్కు అందజేత



జనగామ: జనగామ పట్టణానికి చెందిన బీఆర్ ఎస్ కార్యకర్త బిర్రు నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, సభ్యత్వ బీమాకు సంబంధించి రూ.2లక్షల సాయం మంజూరు అయింది. కాగా, శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేతుల మీదుగా మృతుడి భార్య బిర్రు కవితకు అంద జేశారు. మల్లిగారి రాజు,మామిడాల రాజు, నీల యాదగిరి, ఉడుగులు నర్సింహులు, మిద్దె పాక లెనిన్, తిప్పారపు విజయ్, మంగ రామ కృష్ణ, చిదురాల కృష్ణ ఉన్నారు.

ఎల్ఓసీ..



జనగామ: జనగామ మండలం పెద్దపహాడ్‌కు చెందిన చక్రాల భాస్కర్ వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన రూ.1.50 లక్షల చెక్కును బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ శనివారం బాధితుడికి అందజేశారు. చక్రాల నరేష్, చక్రాల రాణి, సాయికుమార్, పాషా, గణేష్, ఉదయ్, సాయికిరణ్, రాజులు పాల్గొన్నారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామ మాజీ సర్పంచ్ అంగిడి కళమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసు కున్న జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి శనివారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యు లను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

తమ్మడపల్లిలో..

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (ఐ)కి చెందిన వాసం రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బొల్లెపల్లి కృష్ణ పార్టీ బృందం తో కలిసి బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదే హంపై పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

నిందితులను శిక్షించాలి

పాలకుర్తి: తన భర్త కట్కూరి సత్తిరెడ్డిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బాధితురాలు సరోజన పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫత్తేపూర్ గ్రామస్తులైన నర్సిం హ, అతని అన్నదమ్ములు పలుమార్లు తన ఇం టికి వచ్చి భూమి విషయంలో బెదిరించారని బాధితురాలు తెలిపింది. అలాగే వారితో పాటు పాకాలకు చెందిన నారాయణరెడ్డి, చెన్నూరుకు చెందిన అశోక్ తన భర్తను తీసుకెళ్లి గడ్డి మందు తాగించారని ఆరోపించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెం దినట్లు సరోజన తెలిపింది. బలవంతంగా తన భర్తపై దాడి చేసి మృతికి కారకులైన వారిపై చర్య తీసుకోవాలని కట్కూరి సరోజ కోరారు. కాగా, మృతుడు సత్తిరెడ్డి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విశ్వేశ్వర్ తెలిపారు.

రమణారెడ్డికి మాతృ వియోగం



రాములమ్మ(ఫైల్)

బచ్చన్నపేట: రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డికి మాతృ వియోగం కలిగింది. శనివారం ఆయన తల్లి రాములమ్మ (86) అనారోగ్యంతో బాధప డుతూ మండలంలోని నాగిరెడ్డిపల్లిలో మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబ సభ్యులను ఎంపీడీఓ రఘురామకృష్ణ, తహసీల్దార్ గం గాభవాని, పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు పరామర్శించారు.

సంతాపం

దేవరుప్పుల: 25 ఏళ్ల క్రితం కడవెండి హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరి నిరుపేదల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిం చిన కీర్తి రవీందర్ మహబూబాబాద్‌లో శనివారం గుండెపోటుతో మృతిచెందడంపై గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నేటికీ ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే క్రమంలో తన వేతనం నుంచి పేదవిద్యార్థుల అభ్యున్నతి కోసం ఆర్థికసాయం అందించే ఆయన అకాల మృతి తీరని లోటని పేర్కొం టూ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

'రాజకీయంగా ఎదుర్కోలేకనే ఫ్లెక్సీల చించివేత'

చిల్పూరు: తనను రాజకీయంగా ఎదుర్కోలేక శుక్రవారం రాత్రి సొంత ఖర్చులతో గ్రామంలో ఏర్పాటు చేసిన 13 ఫ్లెక్సీలను కొందరు చించివే శారని బీఆర్ఎస్ నాయకుడు మారేపల్లి శ్యాం కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాజవరంలో కడియం పుట్టిన రోజు సందర్భంగా శనివారం కేక్ కట్ చేసి మాట్లాడారు. కడియం యువసేన మండల అధ్యక్షుడు జక్కుల రాజయ్య తదితరులు ఉన్నారు.

బచ్చన్నపేట: నివాళులర్పిస్తున్న నాయకులు



కొడకండ్లలో



దేవరుప్పుల: అనాథాశ్రమంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: పుస్తకాలు అందజేస్తున్న సతీష్



జన బాంధవుడు వైఎస్సార్

జన బాంధవుడు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడు లను శనివారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, వైఎస్సార్‌టీపీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిం చారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలను నాయకులు కొనియా డారు. కాగా, వైఎస్సార్ జయంతి సందర్భం గా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు జిల్లా యువజన అధ్యక్షుడు ఊరడి శ్రీనివాస్ వెళ్లి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రఘునాథపల్లిలో..

సమ్మె విచ్ఛిన్నానికి సర్కారు కుట్ర



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న రాపర్తి రాజు

దేవరుప్పుల/కొడకండ్ల/జనగామ రూరల్/ నర్మెట/బచ్చన్నపేట: గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకుండా వారు చేపట్టిన సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభు త్వం కుట్రలు చేస్తోందని, తగిన గుణపాఠం చెబుతామని జీపీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు హెచ్చరించారు. శనివారం దేవరుప్పుల, కొడకండ్లలో మండల పరిషత్ కార్యాలయంలో మూడోరోజు కొనసాగిన జీపీ కార్మికుల దీక్షకు మద్దతు పలికి మాట్లాడారు. కార్మికులు హక్కుల కోసం పోరాడుతుంటే కొత్త వారిని విధుల్లో చేర్చుకోవాలని పంచాయతీ కార్యద ర్శులకు ఆదేశాలు జారీచేయడం తగదన్నారు. కార్మికులన్యాయమైన డిమాండ్లు నెరవేర్చాల న్నారు. సీఐటీయూ(జీపీ) జిల్లా కార్యదర్శి బత్తిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు. కాగా జనగామలో చేపట్టిన సమ్మెను సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రారంభించి మద్దతు తెలిపారు. అలాగే బచ్చన్నపేట, తరిగొప్పులలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది.

'పొన్నాలను విమర్శించే స్థాయి లేదు'



మాట్లాడుతున్న నాయకులు

జనగామ: టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యను విమర్శించే స్థాయి ఎవరికీ లేదని కాంగ్రెస్ జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పొన్నాల క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ గతంలో మున్సిపా లిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన సంగతి గుర్తుకు లేదా అని ప్రశ్నించారు. పొన్నాల టీపీ సీసీగా ఉన్న సమయంలో అత్యధికంగా బీసీలకే టికెట్లు ఇచ్చారని, లోకల్, రాష్ట్ర స్థాయిలో నామినే టెడ్ పదవులు అనుభవించినా కనీసం కృతజ్ఞత లేదన్నారు. ఈ విమర్శల వెనుక ఎవరున్నారో తెలుసనీ, బీసీ కార్డు ఉపయోగించి టికెట్ తెచ్చు కోవాల్సిన ఖర్మ పొన్నాలకు లేదని పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, చింతకింది మల్లేష్ ఎండీ.మాజిద్, కట్ట కృష్ణ, రవి, జాఫర్ షరీఫ్ పాల్గొన్నారు.

పలువురు నాయకుల ముందస్తు అరెస్టు



నర్మెట: పోలీస్ స్టేషన్‌లో నాయకులు

బచ్చన్నపేట: మోదీ వరంగల్ పర్యటన సందర్భం గా పలు పార్టీల నాయకులను రెండో రోజు ముం దస్తు అరెస్టులను చేశామని ఎస్సై బండి శ్రావణ్‌కు మార్ తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ, సీపీఎం నాయకులను అరెస్టు చేసి సాయంత్రం వారి సొంత పూచీకత్తుపై వదిలిపెట్టామన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వంచ వెంకట్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, గంగం బుచ్చిరెడ్డి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, బెల్లంకొండ వెంకటేష్, గొల్లపల్లి బాపురెడ్డి పలువురు ఉన్నారు.

అరెస్టులు అప్రజాస్వామికం

నర్మెట: ప్రధాని మోదీ సభను సాకుగా చూపి కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి ఆరోపించారు. ప్రధాని మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్‌లో ఉంచడం బాధాకరమని అన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు జంగిటి అంజయ్య, టౌన్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, బాల్ సింగ్, సీపీఐ, సీపీఎం నాయకులు చిలుక కృష్ణ, పండుగ రాజారాం, కొలెపాక మల్లేషం ఉన్నారు.

దేవరుప్పుల: తెలంగాణ ప్రాంతానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ప్రతిపక్షాల డిమాండ్లను స్వీకరించని బీజేపీ ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని సీపీఐ జిల్లా నాయకుడు బిల్లా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి విమర్శించారు. హనుమకొండకు ప్రధాని మోదీ సభ నేపథ్యంలో వీరిద్దరితోపాటు ఇనుముల నాగరాజు, బోనగిరి యాకస్వామి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

స్వీపర్లపై ప్రభుత్వం చిన్నచూపు

జనగామ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, అకుషావలీ, సత్యనారాయణ రెడ్డి, శ్రీహరి, కనకయ్య, శ్రీనివాస్, స్వీపర్లు అంజయ్య, అమోద్య, మల్లేషం, లాలు, రాములు, భాస్కర్, యాదయ్య, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం..



దేవరుప్పుల: పరామర్శిస్తున్న ఉషాదయాకర్‌రావు

దేవరుప్పుల: మండల కేంద్రంలో అకాల మృతి చెం దిన గట్టుగల్లరాజు, లొడంగి ఆంజనేయులు కుటుం బాలను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఇరువురి కుటుంబాల వారసత్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామన్నారు. సర్పంచ్‌లు రమాదేవి, మధు, ఉపసర్పంచ్ దశరథ, ఎంపీటీసీ రేణుక, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బస్వ.మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి చింత.రవి, రైతు బంధు మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, లోడంగివెంకన్న, జోగు ఐలుమల్లు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి

పాలకుర్తి టౌన్: కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. శనివారం పాలకుర్తిలో విస్నూరు, ఈరవెన్ను గ్రామాల్లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అన్నారు. ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్,సర్పంచ్ యాకయ్య, ఎంపీటీసీ యాకయ్య, ఎర్రబెల్లి రాఘవరావు పాల్గొన్నారు

అనుమానాస్పద స్థితిలో ఉపాధ్యాయుడి మృతి



రవీందర్ మృతదేహం




రవీందర్(ఫైల్)

మహబూబాబాద్ రూరల్: అనుమానాస్పద స్థితిలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతిచెందిన ఘటన జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా కొడకండ్ల గ్రామానికి చెందిన కీర్తి రవీందర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఒంటరిగా ఉంటున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి పాఠశాలలో లోపలి నుంచి తలుపులు వేసుకొని నిద్రించారు. శనివారం ఉదయం పాఠశాలకు వచ్చిన హెడ్ మాస్టర్ మమ్మద్ అలీ, విద్యార్థులు రవీందర్ సార్ అంటూ తలుపులు కొట్టి పిలుస్తూ ఎంత లేపినా లేవ లేదు. దీంతో అనుమానం వచ్చి పోలీసులకు, 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించి చూడగా రవీందర్ విగతజీవిగా పడిఉన్నాడు. విద్యార్థులకు రోజు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడు అనుమానాస్పదంగా మృతి చెందడంతో కన్నీరు మున్నీరయ్యారు. రవీందర్ గత సంవత్సర కాలం నుంచి ఇదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నా నేటి వరకు వేతనాలు అందలేదని దీంతో ఆందోళనకు గురవుతున్నాడని స్థానికులు తెలిపారు. స్థానికుడు శంతన్ రామరాజు ఇచ్చిన సమాచారం మేరకు బ్లూ కోల్ట్స్ పీసీలు సక్రాం, వీరన్న సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి తమ్ముడు కీర్తి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని మహబూబాబాద్ టౌన్ సీఐ సతీష్ తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేసిన మోదీ సర్కారు

జనగామ రూరల్: దేశంలో నిరుద్యోగ యువతను మోదీ సర్కారు మోసం చేస్తోందని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, గిరిజన సంఘం నాయకులు విమర్శించారు. ప్రధాని వరంగల్ పర్యటనను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను ఆయా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు సందీప్, నాగరాజు మాట్లాడుతూ.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని మోసం చేసిన ప్రధాని.. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాడని, నిత్యావసరాల ధరలు పెంచుతూ పేదల నడ్డివిస్తున్నారని అన్నారు. తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ తీసుకురావాలని డిమాండ్ చేశారు. నాయకులు సురేష్, సాయి, శ్రీకాంత్, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

ఘనంగా కడియం జన్మదిన వేడుకలు



స్టేషన్‌ఘన్‌పూర్: కడియం శ్రీహరి జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు



లింగాలఘణపురం: కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను డివిజన్ కేంద్రంలో కడియం శ్రీహరి అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ నుంచి సీఎస్ఆర్ గార్డెన్స్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. వెంకన్నగుప్తా, నరేందర్‌రెడ్డి, బూర్ల శంకర్ తదితరులు కేక్ కట్ చేయగా స్వీట్లు పంపిణీ చేశారు. చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్‌ముదిరాజ్, సారంగపాణి, గట్టయ్య, రజాక్‌యాదవ్, రాములు, ఉప్పలస్వామి, చంద్రయ్య, పద్మారెడ్డి, సురేష్‌రెడ్డి, నాగేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్ ఎస్సీ కాలనీలో..

స్థానిక ఎస్సీ కాలనీలో నిర్వహించిన కడియం జన్మ దిన వేడుకల్లో సింగపురం యాదగిరి, ఎస్.ఎల్లయ్య, సింగపురం రవి, బి.రవి, ఎల్లేష్, రవీందర్, సురేష్, దావీద్, శోభన్‌కుమార్, యాదయ్య, ఏసురత్నం, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కడియంతోనే నియోజకవర్గ అభివృద్ధి

లింగాలఘణపురం: ఎమ్మెల్సీ కడియం శ్రీహరితోనే రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమౌతుందని సర్పంచ్‌లు చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డి, తుంగ శ్రవంతినాగరాజు, వనపర్తి సర్పంచ్ శ్రీధర్ తదితర నాయకులు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను జరిపి మండల కేంద్రంలో కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. సర్పంచ్ యాదమ్మ, నాయకులు భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసురెడ్డి, వంగ నాగరాజు, పోకల శంకరయ్య, కృష్ణ, మదార్, కృష్టారెడ్డి, శేఖర్, చంద్రమౌళి, కారంపురి చంద్రయ్య, వీరయ్య, వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

చిల్పూరు: బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకే కాకుండా ప్రజల అభిమానిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నిలుస్తున్నారని గ్రంథాలయ చైర్మన్ ఏడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం స్థానిక సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ అధ్యక్షతన కడియం జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేశారు. సర్పంచ్‌లు లింగారెడ్డి, స్వప్న, వెంకటేష్, రజితరవీందర్, రవీందర్, రూప్లా నాయక్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీహరి పుట్టిన రోజు వేడుకల్లో సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు అన్నం బ్రహ్మారెడ్డి, కడియం ఫౌండేషన్ ప్రతినిధి బానోత్ రాజేష్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

బాల్యస్నేహితుడికి శాంతిర్యాలీతో శ్రద్ధాంజలి



దేవరుప్పుల: మండల కేంద్రంలోని కొత్తకాలనీకి చెందిన లొడంగి ఆంజనేయులు తేలుకాటుతో మృతి చెందడంతో చలించిన దేవరుప్పుల హైస్కూల్ బాల్యమిత్రులు జనగామ–సూర్యాపేట రహదారిపై మృతుని చిత్రపటానికి పూలు చల్లుతూ శాంతి ర్యాలీతో శనివారం శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆంజనేయులు అంత్యక్రియల్లో పాల్గొని మృతుని పిల్లల విద్యాభివృద్ధికి సహకరిస్తామని ఓదార్చి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

కమిటీ ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మండల ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల మండల కమిటీని శనివారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల మండల కమిటీ సమావేశం శనివారం ఘన్‌పూర్‌లో నిర్వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్, రాష్ట్ర నాయకులు వెంకన్న హాజరయ్యారు. అతిథుల సమక్షంలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల ఘన్‌పూర్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ బుయ్య గట్టయ్య, ఉపాధ్యక్షుడిగా ఓరుగంటి శ్రీనివాస్, ఈగ గట్టుమల్లు, ప్రధాన కార్యదర్శి ఉల్లంగల కుమారస్వామి, కోశాధికారి సిరికొండ కుమారస్వామి, అధికార ప్రతినిధి పొన్న రవీందర్, సహాయ కార్యదర్శిగా చొప్పదండి సాంబయ్య, పొన్న బీరయ్య, కమిటీ సభ్యులుగా వెంకటేశ్వర్లు తదితరులు ఎన్నికయ్యారు.

చిల్పూరులో..

చిల్పూరు: మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, రాష్ట్ర నాయకుడి ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడుగా పేరాల రాజమౌళి, మండల అధ్యక్షుడిగా రాజమౌళి, ఉపాధ్యక్షుడుగా యెనగందుల రవీందర్, ప్రధానకార్యదర్శిగా పేరాల సుధాకర్, కోశాధికారిగా రవీందర్, రత్నాకర్, కేశోజు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రణదీర్ రెడ్డి, రమేష్, నర్సయ్య, అనీల్ ఎన్నికయ్యారు.

మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



జనగామ: హనుమకొండకు వెళ్తున్న బీజేపీ శ్రేణులు



నర్మెట నుంచి బయలు దేరిన బీజేపీ నాయకులు



పాలకుర్తి నుంచి..



దేవరుప్పుల: కడవెండి నుంచి..

జనగామ/నర్మెట/బచ్చన్నపేట/దేవరుప్పుల/పాలకుర్తి టౌన్: హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభకు జిల్లా కేంద్రం నుంచి పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్లారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, కొంతం శ్రీనివాస్, గుజ్జుల నారాయణ, దొంతుల చంద్రమౌళి తదితరులు జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉపాధి కల్పన కోసం రైల్వే వ్యాగన్ తయారీ ఫ్యాక్టరీతో పాటు రూ.6వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం ఈ ప్రాంతంపై మోదీకి ఉన్న అభిమానమన్నారు. అలాగే నర్మెట నుంచి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు హనుమకొండకు తరలివెళ్లారు. కాగా, బచ్చన్నపేట మండల కేంద్రం నుంచి తరలివెళ్లి వాహన ర్యాలీని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప జెండా ఊపి ప్రారంభించారు. దేవరుప్పుల, పాలకుర్తి మండలాల నుంచి బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, మహేందర్, అధికార ప్రతినిధి సృజన్ తరలివెళ్లారు.

సంక్షిప్త సమాచారం

ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి

జనగామ రూరల్: గత మూడు నెలలుగా రెండు వర్గాల మధ్య చలరేగిన అల్లర్లతో వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, కేంద్రం ప్రశాతంత నెలకొల్పాలని దళిత సాలిడారిటీ మూవ్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సాయితేజ అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

లభించని యువకుడి ఆచూకీ..

జనగామ రూరల్: గత రెండు రోజుల క్రితం ఏపీ లోని నెల్లూరు జిల్లా మహిపాడు బీచ్‌లో గల్లంతైన జనగామ యువకుడు ఎండీ చాంద్‌పాషా ఆచూకి ఇప్పటికీ లభించలేదు. నెల్లూరు దర్గాలో జరిగిన రొట్టెల పండుగకు వెళ్లిన యువకుడు సముద్ర తీరానికి వెళ్లి గల్లంతైన సంగతి తెలిసిందే. రెండు రోజులుగా ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో పాటు జాలర్లు సముద్రంలో గాలింపు చర్యలు చేపడుతున్నప్పటికీ చాంద్ పాషా కుటుంబ సభ్యులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. మహిపాడ్ బీచ్ వద్ద యువకుడి కోసం లోకల్ బృందాలతో పాటు కుటుంభ సభ్యులు కూడా గాలింపు చర్యలు చేపడుతున్నారు.

ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బీఆర్ఎస్ మహిళా విభాగం నియోజకవర్గ అధికార ప్రతినిధి నాగపురి పావని ఆధ్వర్యంలో పార్టీ మహిళా నాయకులు హనుమకొండలోని క్యాంపు కార్యాయంలో ఎమ్మెల్యే రాజయ్యను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

చెత్త సేకరణలో ఉప సర్పంచ్ చొరవ

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెను చేపట్టడంతో గ్రామాల్లో ఎక్కడి చెత్తా చెదారం అక్కడే ఉండిపోయింది. దీంతో మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ జూల కృష్ణ చొరవచూపించి కూలీల చేత చెత్తను ఎత్తించి జీపీ ట్రాక్టర్‌ను నడిపారు.

కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

జనగామ రూరల్: పెంబర్తి ఉన్నత పాఠశాలలో 'మన ఊరు–మనబడి' కింద చేపట్టిన పనులు అసంపూర్ణంగా ఉన్నాయని, ఇందుకు సంబంధించిన కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి అన్నారు. శనివారం నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ.. స్కూల్‌లో కుళాయిలకు కనీసం ట్యాప్‌లు కూడా బిగించలేదని, బాలిక బాత్ రూలకు డోర్‌లు కూడా సరిగాలేవన్నారు. సోషల్ టీచర్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు శిరీష, అరవింద్‌రెడ్డి, గోపిచంద్, కిరణ్, అరుణ్ పాల్గొన్నారు.